మార్పులకు అనుగుణంగా పనిచేద్దాం

ప్రజాశక్తి - కడప అర్బన్ : రాబోయే కాలంలో ఇన్సూరెన్స్ రంగంలో వచ్చే మార్పులకు అనుగుణంగా మనం రూపాంతరం చెందాలని ఎల్ఐసి ఎస్‌డిఎం రవికుమార్ సిబ్బందికి పిలుపు నిచ్చారు. 68వ బీమా వార్షికోత్సవాల ముగింపు సభలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. వారం రోజులపాటు జరిగిన ఉత్సవాల కార్యక్రమాలను మార్కెటింగ్ మేనేజర్ శ్యాంసుందర్‌రావు సమీక్షించారు. అనంతరం ఉద్యోగుల కోసం నిర్వహించిన క్రికెట్ పోటీలు, రంగోలి, మహిళల స్పోర్ట్స్ కార్యక్రమాలు, సింగింగ్, పిల్లల కోసం నిర్వహించిన డ్రాయింగ్, ఫ్యాన్సీ డ్రెస్ పోటీలలో విజేతలను బహుమతులు అందజేసి అభినందించారు. వ్యాఖ్యాతగా ప్రొక్యుర్ మేనేజర్ రామకృష్ణ వ్యవహరించారు. కార్యక్రమంలో మేనేజర్ సేల్స్ సాల్మన్ రాజు, సంఘాల ప్రతినిధులు చంద్రపాల్, అవధాని శ్రీనివాస్, రామాంజనేయులు, గురునాథ చారి, మార్కెటింగ్ టీం వినోద్, సాహెబ్ పీర్, శ్రీకృష్ణ, రాజు పాల్గొన్నారు. రఘునాథరెడ్డి వందన సమర్పణ చేశారు.

ప్రాజెక్టుల భద్రత ఎంత!

రిటైర్మెంట్లతో ఇఇ పోస్టులు ఖాళీ

ఇఇలపై అదనపు భారం తథ్యం

ఆందోళనలో నీటిపారుదల శాఖ

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టుల భద్రత ప్రశ్నార్థకంగా మారింది. రాష్ట్రం వైపు మరో తుపాన్ రానున్న నేపథ్యం ఆందోళన కలిగిస్తోంది. నీటిపారుదల శాఖ ఆందోళనకు గురవుతోంది. గత నెల 31న ఐదుగురు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు రిటైర్మెంట్ కావడం, మిగిలిన ఇఇలు ఎఫ్ఎసిల కోసం ఇతర జిల్లాలకు వెళ్లాలనే ప్రయత్నాలు చేసుకుంటున్న సంగతి తెలి సిందే. రాష్ట్రంలో వరుస తుఫాన్లు, వరద ప్రభావాల నేపథ్యంలో జిల్లా నీటి పారుదలశాఖ ఉలికిపాటుకు గురైంది. 2021లో అన్నమయ్య రిజర్వాయర్ గల్లంతును తలుచుకుని గగుర్పాటుకు గురవుతున్న పరిస్థితి కనిపిస్తోంది. జిల్లా నీటిపారుదల శాఖ ఇంజినీరింగ్ యంత్రాంగం శరవేగంగా కదలింది. జిల్లాకు చెందిన ఐదుగురు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లకు జిల్లా పరిధిలోని రిజర్వాయర్ల పర్యవేక్షణ నిమిత్తం అదనపు బాధ్యతలు అప్పగించింది. ఈలెక్కన ఒక్కో ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ రెండు రిజర్వాయర్ల భద్రతకు బాధ్యత వహించాల్సి రావడం ఆందోళన కలిగిస్తోంది.

జిల్లాలోని 13 చిన్న, మధ్య, భారీ తరహా ప్రాజెక్టులు ఉన్నాయి. బ్రహ్మసాగర్, సర్వరాయసాగర్ ప్రాజెక్టులు లీకేజీ సమస్యలతో సతమతం అవుతుండడం ఆందోళన కలిగిస్తోంది. ఆయా రిజర్వాయర్ల లీకేజీ సమస్య పరిష్కారానికి రాష్ట్ర స్థాయి నిపుణుల పరిశీలించినప్పటికీ పరిష్కారానికి నోచని సంగతి తెలిసిందే. మిగిలిన రిజర్వాయర్లలో మైలవరం, పిబిఆర్, లోయర్ సగిలేరు కట్టలు మరమ్మతులు గురైన నేపథ్యం ఇరిగేషన్ ఇంజినీర్ల గుండెల్లో రైళ్లు పరుగెత్తుతున్న నేపథ్యం ఆందోళన కలిగిస్తోంది. లీకేజీ సమస్యలను ఎదుర్కొంటున్న రిజర్వాయర్ల ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు రిటైర్మెంట్ కావడం, కొత్తగా ఐదుగురు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు లీకేజీ సమస్యలు ఉన్న ప్రాజెక్టుల పర్యవేక్షణకు అదనపు బాధ్యతలు తీసుకోవడానికి తట పటాయిస్తున్న వైనం ఆందోళన కలిగిస్తోంది.

తెలుగుగంగ డివిజన్ ఎగిక్యూటివ్ ఇంజినీర్ రాజన్నాయుడు ఇటీవల రిటైరైన సంగతి తెలిసిందే. ఆయన స్థానంలో కన్‌స్ట్రక్షన్ సర్కిల్-3 చెందిన ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ రాధాకృష్ణారెడ్డిని నియమించింది. రిటైరైన వాటర్ క్వాలిటీ రిసర్చ్ ల్యాబ్-2 ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ పి.పురుషోత్తం స్థానంలో జిఎన్ఎస్ఎస్ సర్కిల్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఎన్.వి.సాయిరాంప్రసాద్‌కు అదనపు బాధ్యతల్ని అప్పగించింది. ఆర్‌డబ్ల్యుఎం డివిజన్‌కు చెందిన ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కె.కుమారస్వామి స్థానంలో జిఎన్ఎస్ఎస్ డివిజన్ నెంబర్-5 చెందిన ఎస్.చిన్నరామునాయక్‌కు అదనపు బాధ్యతలు అప్పగించింది. ఇటీవల రిటైరైన వాటర్ క్వాలిటీ రీసెర్చ్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ పి.పురుషోత్తం స్థానంలో టిబిపి హెచ్ఎల్‌సి సర్కిల్ అనంతపురం పరిధిలోని ఎం.వి.డ్యామ్ పర్యవేక్షణ బాధ్యతల్ని పులివెందుల డివిజన్‌కు చెందిన ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ యు.రమేష్‌కు అప్పగించింది. ఇటీవలే రిటైరైన చీఫ్ ఇంజినీర్ కోస్టల్ రీజియన్‌కు క్వాలిటీ కంట్రోల్ విభాగానికి చెందిన దవలేశ్వరం బాధ్యతల్ని చూస్తున్న డి.కిరణ్‌కుమార్ స్థానంలో ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ పి.వి.శేషుబాబుకు అదనపు బాధ్యతల్ని అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. సదరు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు ఆగమేఘాల మీద అప్పగించిన బాధ్యతల్ని చేపట్టాలని ఆదేశించడం గమనార్హం.

ర్యాగింగ్ చట్టరీత్యా నేరం : జడ్జి

ప్రజాశక్తి - కడప : ర్యాగింగ్ చట్టరీత్యా నేరం అవుతుందని సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ సెక్రెటరీ ఎస్. బాబా ఫక్రుద్దీన్ అన్నారు. శుక్రవారం కడప నగరం ఆదిత్య కల్యాణమండపంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, శ్రీ వివేకానంద మహిళా డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 'విద్య హక్కు- ర్యాగింగ్ చేయడం చట్టరీత్యా నేరం' మొదలు అంశాలపై న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ర్యాగింగ్‌లో సీనియర్ విద్యార్థులు కొత్తగా ప్రవేశించిన లేదా జూనియర్ విద్యార్థులను అవమానించడం లేదా వేధించడం వంటివి ఉంటాయన్నారు. ఇందులో కొత్తగా చేరిన వారు మానసిక లేదా శారీరక హింసకు గురవుతారని తెలిపారు. ర్యాగింగ్‌లో లైంగిక వేధింపులు, స్వలింగ సంపర్క దాడులు, బట్టలు విప్పడం, బలవంతంగా అశ్లీలమైన చర్యలకు క్రిమినల్ చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో వివేకానంద మహిళా డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ డి.ఎస్.ఆర్ మనోహర్ రెడ్డి, డైరెక్టర్ డాక్టర్ ఎన్ పి. మధుసూదన్ రెడ్డి, ప్రిన్సిపల్స్, లెక్చరర్స్, వివేకానంద మహిళ డిగ్రీ కళాశాల విద్యార్థినులు పాల్గొన్నారు.

అంగన్వాడీ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి-చింతకొమ్మదిన్నె

అంగన్వాడీ కేంద్రాల్లో ఖాళీ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని సిడిపిఒ రమాదేవి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండలంలోని ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో భర్తీ చేయనున్నామని తెలిపారు. ఇందిరానగర్‌లో అంగన్వాడీ కార్యకర్త పోస్టుకు బిసి, ఎఆర్ఎన్‌వై కాలనీలో మినీ అంగన్వాడీ కార్యర్తలకు ఎస్‌టి, అంగడి వీధిలో ఆయా పోస్టుకు బిసి, తురకపల్లె అంగన్వాడీ సహాయకురాలు పోస్టుకు బిసి మహిళలు అర్హులన్నారు. అర్హులైన మహిళలు పూర్తి చేసిన దరఖాస్తు ఫారాలను ఈనెల 17లోగా ఐసిడిఎస్ కార్యాలయం కడపలో సమర్పించాలన్నారు. అంగన్వాడీ పోస్టుకు 10వ తరగతి, ఆయా పోస్టుకు 7వ తరగతి పాసై ఉండాలని తెలిపారు.

వైవీయూ సందర్శనలో శ్రీ నలంద పాఠశాల విద్యార్థులు

వైవీయూను సందర్శించిన 'శ్రీ నలంద'విద్యార్థులు

ప్రజాశక్తి - కడప అర్బన్

సిద్ధవటం మండలంలోని శ్రీ నలంద పాఠశాల విద్యార్థులు శుక్రవారం యోగి వేమన విశ్వవిద్యాలయం లలిత కళల విభాగం వారు ఏర్పాటు చేసిన చిత్రకళల ప్రదర్శనను సందర్శించారు. సుమారు 35 మంది విద్యార్థులు ఆర్ట్ గ్యాలరీ, బొటానికల్ పార్కు, ఇన్సెక్టివ్ మూజియాన్ని సందర్శించారు. విసి ఆచార్య కె. కృష్ణారెడ్డి పాఠశాల స్థాయి నుంచే ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొనాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ లక్ష్మణ స్వామి లలితకళ విభాగధిపతి డాక్టర్ కె. మృత్యుంజయ రావు, అకడమిక్ కన్సల్టెంట్ చిన్న రాయుడు, వైవీ యూ వైస్ ప్రిన్సిపల్ పి.పద్మ, వెంకటేశు, వాసవి పాఠశాల సిబ్బంది బాబు, భార్గవి, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ వివేకానంద విద్యాసంస్థల ఫ్రెషర్స్ డే

ప్రజాశక్తి - కడప అర్బన్

జ్యోతిప్రజ్వలన చేస్తున్న జడ్జి బాబా ఫక్రుద్దీన్

శ్రీ వివేకానంద మహిళ జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల విద్యార్థుల ఫ్రెషర్స్‌డే శుక్రవారం ఆదిత్య కల్యాణ మండపంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా సీనియర్ సివిల్ జడ్జి ఎస్ బాబా ఫక్రుద్దీన్ హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈదశ విద్యార్థినులకు కీలకమన్నారు. ఇక్కడ తీసుకున్న నిర్ణయాలు మీ ఉజ్వల భవిష్యత్తును నిర్దేశిస్తాయని పేర్కొన్నారు. కళాశాల కరస్పాండెంట్ డి.ఎస్.ఆర్.మనోహర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల ఆలోచనా విధానాలు ఉన్నతంగా ఉంటే అత్యున్నత శిఖరాలు అధిరోహిస్తారని చెప్పారు. వివిధ పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని అలరించాయి. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు డాక్టర్ ఎన్.పి. మధుసూదన్‌రెడ్డి, వాసుదేవ రెడ్డి, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కలందర్ విద్యార్థులు, అధ్యాపకులు, అధ్యాపకేతరులు పాల్గొన్నారు.

నులిపురుగుల నిర్మూలనకు కృషి : డిఎంహెచ్ఒ

ప్రజాశక్తి- కడప అర్బన్

నులిపురుగుల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని డిఎంహెచ్ఒ నాగరాజు పేర్కొన్నారు. శుక్రవారం 'జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం' సందర్భంగా డిఆర్ఒ గంగాధర్ గౌడ్ ఆధ్వర్యం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ఒ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా 01 నుంచి 02 సంవత్సరాలలోపు పిల్లలకు 200 మిల్లీగ్రామ్, 03 నుంచి 19 సంవత్సరాలలోపు పిల్లలకు 'ఆల్బెండజోల్' 400 మిల్లీగ్రామ్ మాత్రలు పాఠశాలలు, కళాశాలలు, అంగన్వాడి కేంద్రాల్లో మధ్యాహ్న భోజనం తరువాత మింగిస్తారని తెలిపారు. పాఠశాలలకు వెళ్ళని పిల్లలకు అంగన్వాడీ కేంద్రంలో మింగిస్తారని చెప్పారు. ఈ సందర్భంగా అన్ని పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలలో పరిసరాల వ్యక్తిగత శుభ్రత పాటించాలన్నారు. కాళ్ళకు చెప్పులు ధరించడం, బహిరంగ ప్రదేశాలలో మలవిసర్జన చేయకుండా మరుగు దొడ్లను వాడటం వంటి అంశాలపై 'ఆరోగ్యవిద్య' ద్వారా అవగాహన కల్పిస్తారని పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలలు, కళాశాలలు, అంగన్‌వాడ్లీ కేంద్రాల్లో ఈనెల 17న, 25న నులిపురుగుల నివారణ మందు మిగిస్తారన్నారు. కార్యక్రమాన్ని వైద్య ఆరోగ్య సిబ్బంది, ఉపాధ్యాయులు, తల్లి దండ్రులు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు, స్వయం సహాయక బృందాలు కలసి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా విద్యశాఖదికారి, ఐసిడిఎస్ పీడీ, సాంఘిక సంక్షేమ శాఖ జెడి, జిల్లా మైనారిటీ వెల్ఫేర్ ఆఫీసర్ పాల్గొన్నారు.

సురేష్ కుమార్‌కు ఉత్తమ ఎన్ఎస్ఎస్ అవార్డు

ప్రజాశక్తి - కడప అర్బన్

సురేష్‌కుమార్‌ను అభినందిస్తున్న కళాశాల ఎమ్‌డి

కెఎస్ఆర్ఎం ఇంజినీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగాధిపతి, మెకానికల్ అసిస్టెంట్ ప్రొఫెసర్ సురేష్ కుమార్‌ను రాష్ట్ర స్థాయి ఉత్తమ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్‌గా జెఎన్‌టియు అనంతపురం వారు సన్మానించారు. జెఎన్‌టియు పరిధిలోని ఇంజినీరింగ్ కళాశాలలో డెమొక్రాట్ లివింగ్, సెల్ఫ్ లేస్ సర్వీసు టూ హుమన్ బీఇంగ్ అనే నినాదంతో ముందుకు సాగుతున్నారు. విద్యార్థి దశలోనే సేవ కార్యక్రమాలపై అవగాహన పెంచూతు విద్యార్థులందరికీ నాయకత్వ లక్షణాలను పెంపొదింస్తున్నందుకు ఉత్తమ ఆఫీసర్‌గా హానరబుల్ వైస్ ఛాన్సలర్ డ్డాక్టర్ సుదర్శన్ రావు, రిజిస్ట్రార్ కృష్ణ య్య, ప్రొఫెసర్ సత్యనారాయణ, దేవన్న ప్రశంసా పత్రంతో సత్కరించారు. ఈ సందర్భంగా కే ఎస్ ఆర్ ఎమ్ కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ కందుల చంద్ర ఓబుల్‌రెడ్డి, ప్రిన్సిపల్ వి. ఎస్. ఎస్. మూర్తి, వైస్ ప్రిన్సిపల్, మెకానికల్ విభాగాధిపతి, అడ్మనిస్ట్రేటివ్ మేనేజర్, ట్రాన్స్‌పోర్ట్ ఇంచార్జీ కృష్ణా రెడ్డి శాలువాతో సన్మానించారు.

'నాగార్జున'లో వినాయక చవితి వేడుకలు

ప్రజాశక్తి - కడప అర్బన్

నగరంలోని మారుతీ నగర్‌లో ఉన్న నాగార్జున మోడల్ స్కూల్‌లో ఘనంగా వినాయక చవితి వేడుకలు నిర్వహించారు. శుక్రవారం విద్యాసంస్థల చైర్మన్ ఎం.శివశంకర్ రెడ్డి, డైరెక్టర్ ఎం. శ్రీదేవి, వినాయక విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివిధ సంస్కృతి సాంప్రదాయాలకు నిలయమైన భారతదేశంలోని పౌరులు చిన్నతనం నుంచే ఆధ్యాత్మికతను అలవర్చుకోవాలని చెప్పారు. ఆరవ తరగతి విద్యార్థులు మూషకావతార నాటకం ద్వారా వినాయక పండుగ గురించి తెలియజేశారు. విద్యార్థులు మట్టి వినాయకుని అందంగా తయారు చేశారు. ఎల్‌కెజి పిల్లలు మట్టి వినాయకుని చేసి ఊరేగిస్తూ నిమజ్జన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, బోధన, బోధన సిబ్బంది పాల్గొన్నారు. **గురుకుల్ విద్యాపీఠ్‌లో..** కడప నగరంలోని గురుకుల్ విద్యాపీఠ్‌స్కూల్ లో ఘనంగా వినాయక చవితి వేడుకలు నిర్వహించారు. స్కూల్ డైరెక్టర్ వీర కుమారి, సిఇఒ ఏఎల్ వివేకానంద శుక్రవారం వినాయక చవితి ముందస్తు వేడుకలను విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి నిర్వహించారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన వినాయకునికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ వేడుకల్లో పాఠశాల ప్రిన్సిపల్ మునిచంద్ర, వైస్ ప్రిన్సిపల్ నరసింహ, అధ్యయన బృందం, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

ముందస్తు వేడుకలు నిర్వహిస్తున్న పాఠశాల యాజమాన్యం

ప్రభుత్వ ఆమోదంతోనే ఇసుక రీచ్ నిర్వహణ

పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణలో కలెక్టర్ శివశంకర్ లోతేటి

ప్రజాశక్తి-వీరపునాయునిపల్లి

స్థానికులతో మాట్లాడుతున్న కలెక్టర్ శివశంకర్ లోతేటి

అందరి అభిప్రాయాలతో పర్యావరణ సహితంగా ఇసుకరీచ్ ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని కలెక్టర్ శివశంకర్ లోతేటి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని తంగేడుపల్లి గ్రామంలో నూతనంగా అనుమతి పొందిన ఇసుక రీచ్‌పై కలెక్టర్ అధ్యక్షతన పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా మాట్లాడుతూ తంగేడుపల్లె గ్రామంలో పాపాఘ్ని నదిలో పది హెక్టార్లలో 1,00,000 క్యూబిక్ మీటర్ల ఇసుక తవ్వకాలపై ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టామని పేర్కొన్నారు. ఈ ప్రాంత ప్రజల అవసరాల కోసమే కాకుండా జిల్లాలో చేపట్టే పలురకాల అభివృద్ధి పనుల నిమిత్తం ఇసుకను వినియోగించుకునేందుకు ఇసుక రీచ్‌ను గుర్తించామని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నియమ నిబంధనల ప్రకారం పర్యావరణానికి ఎటువంటి విఘాతం జరగకుండా ఇసుక తవ్వకాలు చేపడతారని తెలిపారు. అంతకుముందే ఓ ప్రయివేటు ఏజెన్సీ ద్వారా సాంకేతికంగా ఇక్కడ ఇసుక తవ్వకాలు లభ్యతపై సర్వే చేశామని తెలిపారు. ఇక్కడి ఇసుక తవ్వకాల్లో నుంచి వచ్చిన వాటితో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతామని తెలిపారు. స్థిరమైన ఇసుక తవ్వకాల నియమాలు ప్రకారం ఇసుక రీచ్ ఏర్పాటు ద్వారా గ్రామంలోని ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగన్నున్నారు. ఇసుక రీచ్ ఏర్పాటుకు సంబంధించి గ్రామస్తుల నుంచి సేకరించిన అభిప్రాయాలను రాష్ట్ర మైనింగ్ శాఖకు రిపోర్ట్ చేస్తామని పేర్కొన్నారు. అనంతరం సంబంధిత తాధికారులు, గ్రామస్తులతో కలిసి ఇసుక రీచ్ ఏర్పాటుకు ప్రతిపాదిత నదీ తీర ప్రాంతాన్ని పరిశీలించారు. పలువురు గ్రామస్తులు రెవెన్యూ సంబంధిత గ్రామ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. రెవెన్యూ గ్రామ సదస్సుల్లో సంబంధిత అంశాలను క్షుణ్ణంగా పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పొల్యూషన్ బోర్డ్ అధికారి శ్రీనివాసులు, గనుల భూగర్భ శాఖ ఎడి విజయమ్మ, పులివెందుల ఆర్‌డిఓ వెంకటపతి, మైనింగ్ శాఖ, రెవెన్యూ సిబ్బంది, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

నందిమండలం పిహెచ్‌సిలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

పెండ్లిమర్రి : మండలంలోని నందిమండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ శివశంకర్ లోతేటి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నెల రోజులుగా ఒక్క కాన్పు కూడా నమోదు కాకపోవడంపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆసుపత్రి నిర్వహణ తీరుపైనా, సంబంధిత మెడికల్ ఆఫీసర్‌పైనా ఆగ్రహం వ్యక్తం చేశారు. సువిశాలమైన ప్రాంతంలో ఆసుపత్రి సక్రమంగా లేకపోవడంలో అసంతృప్తి వ్యక్తం చేశారు. అదే ప్రాంగణంలో ఆధునీకరించిన మరో భవనంలో పూర్తి మౌలిక సదుపాయాలతో ఈనెల లాఖరులోగా ఆసుపత్రిని నిర్వహించాలని, ప్రస్తుతం నడుస్తున్న భవనంలో లేబర్ వార్డు నిర్వహించేలా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కనీసం 10 కాన్పులు నమోదయ్యేలా స్థానిక ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. స్థానిక ప్రజలు వైద్యానికి కడప, వేంపల్లె ఆసుపత్రులకు పరుగులు తీయకుండా ఇక్కడే మెరుగైన వైద్యాన్ని అందించాలన్నారు. ఆరోగ్య కేంద్రంలోని అన్ని విభాగాల పనితీరు సక్రమంగా నడిచేలా చూడాలని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వినయ్ కుమార్‌రెడ్డిని ఆదేశించారు.

దళారులు, వ్యాపారులతో తీవ్ర నష్టం

- రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి రామిరెడ్డి

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

మాట్లాడుతున్న రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి రామిరెడ్డి

దళారులు, వ్యాపారుల వల్ల రైతులు నష్టపోతూనే ఉన్నారని రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి రామిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం ఆయన పులివెందుల మార్కెట్ యార్డులోని చీని కాయల మార్కెట్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి మాట్లాడుతూ పులివెందుల మార్కెట్ యార్డులో ఉన్న దళారులు, వ్యాపారుల సిండికేట్ వల్ల ఈ ప్రాంతంలోని చీని రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు. చీనీ తోటలో కొనుగోలు చేసే వ్యాపారులు 10 టన్నులకు, రెండున్నర టన్నుల సూట్ తీసుకుంటారన్న ఉద్దేశంతో రైతులు మార్కెట్‌కు తీసుకువస్తున్నారని పేర్కొన్నారు. ఇక్కడా వారిని దళారులు, వ్యాపారులు కుమ్మక్కై మోసం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. అసలే ఎరువులు, యంత్రాలు అధిక ధరలతో సతమతమవుతున్నారని పేర్కొన్నారు. పండించే పంట మాత్రం తక్కువ ధర ఉందని, ఇటువంటి సమయంలో వ్యవసాయం పండుగలా కాకుండా దండగల మారేలా ఉందన్నారు. ఎక్కడా లేనివిధంగా పులి వెందులలో పెద్దపెద్ద భవం తులలో మార్కెట్ యార్డ్ ఉందని, రైతులకు అన్ని సౌకర్యాలు ఉన్నప్పటికీ దళారులు వ్యాపారుల వల్ల రైతులు నష్టపోతున్నారన్నారు. అధికారులు కూడా మామూళ్ల మత్తులో దళారులకు, వ్యాపారులకే వత్తాసు పలకడం దారుణమని వాపోయారు. ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని చర్యలు తీసుకో వాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు పేర్కొన్నారు. ఆయన వెంట రైతు సంఘం జిల్లా కార్యదర్శి దస్తగిరి రెడ్డి ఉన్నారు.

ఫిర్యాదుదారుల సేవలే లక్ష్యంగా పనిచేయాలి

ప్రజాశక్తి-చెన్నూరు : మండల క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బంది ఫిర్యాదుదారుల సేవలే లక్ష్యంగా పనిచేయాలని విద్యుత్ ఎస్ఇ రమణ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన చెన్నూరు 33/11 కెవి సబ్ స్టేషన్‌ను, ట్రాన్స్‌ఫార్మర్లను, లైన్లను క్షేత్రస్థాయిలో స్వయంగా పరిశీలించారు. అనంతరం విద్యుత్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్క యూనిట్ విద్యుత్ కూడా వృధా కాకూడదన్నారు. సంస్థ సర్వీస్ మీటర్ ద్వారానే విద్యుత్ వినియోగించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యుత్ చౌర్యాన్ని అరికట్టాలని, వాలిపోయిన స్తంభాలను, లూజు లైన్లను ఎప్పటికప్పుడూ సరిచేయాలని ఆదేశించారు. తక్కువ ఎత్తులో ఉన్న లైన్లను గుర్తించి యుద్ధ ప్రాతిపదికన తగు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. .వినాయక పందిళ్ల వద్ద విద్యుత్తు భద్రతా నియమాలు విధిగా పాటించే విధంగా ఆర్గనైజర్లతో సమావేశాలు ఏర్పరచుకొని ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. సంస్థ నెలరోజుల ముందు విద్యుత్ కొనుగోలు చేసి వినియోగదారులకు ఇస్తుందని, విద్యుత్ బకాయిల వసూళ్లలో రాజీ పడొద్దని ఆదేశించారు. విద్యుత్ ప్రమాదాలపై అప్రమత్తంగా ఉంటూ విద్యుత్ ప్రమాదాల నివారణ లక్ష్యంగా క్షేత్రస్థాయి అధికారులు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి ప్రజలను చైతన్యవంతులు చేయాలని తెలిపారు. వినియోగదారుల విద్యుత్ సమస్యలను ఎప్పటికప్పుడూ పరిష్కరించాలని ఆదేశించారు. అంతరాయాలు అధికంగా ఉన్న లైన్లలో తిరిగి సమస్యలను గుర్తించి ముందస్తు మరమ్మతులు చేసి అంతరాయలను అరికట్టాలని పేర్కొన్నారు. విధుల్లో అలసత్వం వహించే వారిపై శాఖపరమైన చర్యలు తప్పవని గట్టిగా హెచ్చరించారు. సమావేశంలో కడప డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజినీర్ వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ ఇంజినీర్ రామలింగారెడ్డి జూనియర్ ఇంజినీర్లు స్రవంతి, లావణ్య, సిబ్బంది పాల్గొన్నారు.

ఎంఐసిల తొలగింపు అన్యాయం : సిఐటియు

ప్రజాశక్తి - కడప అర్బన్ : హౌసింగ్‌లో పనిచేస్తున్న ఎంఐసిలను కొందరిని అకారణంగా తొలగించడం దారుణమని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్, జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు రెడ్డి, కాంట్రాక్టు ఉద్యోగుల జిల్లా నాయకులు పి.వెంకటసుబ్బయ్య ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. మైదుకూరు నియోజకవర్గం దువ్వూరు మండలంలో పనిచేస్తున్న ఎంఐసిలను తొలగించడం శోచనీయమన్నారు. అదే ప్రాంతంలో మానసిక బాధతో ఒక వర్క్ ఇన్‌స్పెక్టర్ దస్తగిరి చనిపోయినాడని పేర్కొన్నారు. ఎర్రగుంట్ల మండలంలో ఎంఐసిగా పనిచేస్తున్న శ్రీనివాసులను మానసికంగా ఇబ్బందులు గురిచేసి టర్మినేషన్ చేశారని తెలిపారు. స్టీల్ ఎక్సెస్ ఉందని కారణం పేరు మీద నోటీస్ ఇవ్వకుండా టర్మినేషన్ చేయడాన్ని ఆక్షేపిస్తున్నట్లు పేర్కొన్నారు. విచారణ అధికారి ఎలాంటి తప్పిదం లేదని తేల్చారని తెలిపారు. జిల్లాలో ఉన్నటువంటి ఉన్నతాధికారులకు విచారణ రిపోర్టు చూపించకుండా అనేక ఆరోపణలు చేయడం దుర్మార్గమని పేర్కొన్నారు. చిన్న స్థాయి ఉద్యోగులను హౌసింగ్‌లో ఉన్నటువంటి జిల్లా అధికారులు ఈ విధంగా చేయడం దారుణమని తెలిపారు. వీటిపైన విచారణ చేసి వెంటనే విధిల్లోకి తీసుకోవాలని పేర్కొన్నారు. కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ కార్మికులను వేధిస్తున్న వారిని విచారణ చేసి బాధ్యులను కఠినంగా శిక్షించాలని తెలిపారు. చిన్న స్థాయి ఉద్యోగుల మీదనే ప్రతాపం చూపిస్తున్నారే తప్ప, తప్పు చేసిన వారిని వది లిపెట్టడం బాధాకరమని పేర్కొన్నారు. వీటి పైన పూర్తి విచారణ చేపట్టాలని తెలిపారు.

పోషకాహార మహోత్సవం

ప్రజాశక్తి-చింతకొమ్మదిన్నె

మండల కేంద్రంలోని ఇప్పపెంట సచివాలయంలో శుక్రవారం పోషకాహార మహోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా అధి కారులు ఐసిడిఎస్ సూపర్‌వైజర్ శ్రీదేవి పౌష్టికాహారంపైనా, రక్తహీనతపై వివరించారు.గర్భిణులు, బాలింతలు తగినంత పోషకాహారం తీసుకుంటే కలిగే ప్రయోజనాలు తెలియజేశారు. ప్రతి గర్భిణి, బాలింత అంగన్వాడీ కేంద్రానికి వచ్చి పౌషకాహారం తీసుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎఎన్ఎం గిఫ్ట్ షీలా, అంగన్వాడీ టీచర్లు విజయ, ఇందిరా, శ్రీదేవి, శోభ, జ్యోతి, సంధ్య, నిర్మల, ఆయాలు గర్భిణులు, బాలింతలు, ప్రీస్కూల్ తల్లులు పాల్గొన్నారు.

వరద బాధితుల సహాయార్థం విరాళాల సేకరణ

ప్రజాశక్తి - కడప అర్బన్

విరాళాలు సేకరిస్తున్న ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ నాయకులు

విజయవాడలో వరద బాధితులకు సహాయార్థం కోసం ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో కడపలో విద్యాసంస్థలలో,ప్రభుత్వ కార్యాలయాలలో విరాళాలు సేకరించారు. డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ముడియం చిన్ని, వీరనాల. శివకుమార్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రాహుల్, రవి, పలువురు నాయకులు కడప నగరంలో విరాళాలు సేకరించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ విజయవాడలో జరిగిన వరద భీభత్సం దారుణమన్నారు. మనవతాదృక్పథంతో ప్రతి ఒక్కరూ ఆదుకోవాల్సిన బాధ్యత ఉంద న్నారు. ప్రకృతి విపత్తు కారణంగా విజయవాడ ప్రజానికం సర్వం కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రం జాతీయ విపత్తుగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. కేంద్రం ఈ వరద ప్రభావిత ప్రాంతాలకు భారీ స్థాయిలో ఆర్థిక సహకారం చెల్లించి తిరిగి యథాస్థితికి తీసుకొచ్చే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఇప్పటికే ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ రాష్ట్ర నాయకత్వం వరద ప్రభావిత ప్రాంతాలలో సహాయక చర్య కార్యక్రమాలలో పాల్గొని వరద బాధితులకు సహకారం అందిస్తున్నారు. ప్రతి ఒక్కరూ వరద బాధితులను ఆదుకుని చేయూతనివ్వాలని కోరుతున్నామన్నారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ నగర కన్వీనర్ విజయ్ పాల్గొన్నారు.

గులాబీ రంగు పురుగును నివారించాలి

ప్రజాశక్తి - వల్లూరు

పత్తి పంటలో గులాబీ రంగు పురుగు నివారణతో అధిక దిగుబడులు సాధించవచ్చని కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త శిల్పకళ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పైడికాల్వ గ్రామంలో కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు వ్యవసాయ అధికారులు పత్తి పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్త శిల్పకళా రైతులతో మాట్లాడుతూ పురుగు ఆశించిన పంటకు ప్రొఫెనోఫోస్ లీటర్ నీటికి 2 ఎమ్మెల్ చొప్పున లేదా థైడి కార్బ్ లీటర్ నీటికి 1.5 గ్రాములు చొప్పున లేదా క్యూనోల్ఫాటోస్ లీటర్ నీటికి 2.5 మిల్లీమీటర్ల చొప్పున కలిపి పిచికారి చేసుకోవాలని తెలియజేశారు. పంట చివరి దశలో ఉన్నట్లయితే లామ్డా సై హాలోత్రిన్ లీటరు నీటికి కలిపి 1మిల్లీలీటర్ చొప్పున కలిపి పిచికారి చేయాలన్నారు. కమలాపురం వ్యవసాయ సహాయ సంచలకు నరసింహారెడ్డి మాట్లాడుతూ గులాబీ రంగు పురుగు ఆశించక ముందే రైతులు ముందస్తు చర్యలు తీసుకోవాలని చెప్పారు .ఇందుకోసం వేప నూనె, కషాయం పిచికారి చేయాలన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని సాయి జ్యోతి, జిల్లా వనరుల కేంద్రం శివ శైలజ, రైతు సేవా కేంద్రం అగ్రికల్చర్ అసిస్టెంట్ శైలజ, రైతులు పాల్గొన్నారు.

ఎన్‌సిసి విద్యార్థులకు అద్భుత అవకాశాలు

ప్రజాశక్తి - కడప

ఎన్‌సిసి కేడెట్లకు విద్యా, ఉద్యోగాలలో అద్భుతమైన అవకాశాలున్నాయని 30 ఆంధ్రా బెటాలియన్ కమాండింగ్ అధికారి కల్నల్ సూర్యనారాయణ మూర్తి అన్నారు. కడప నగరంలోని తెలుగు గంగ కాలనీలో నిర్వహిస్తున్న కంబైండ్ అన్యువల్ ట్రైనింగ్ క్యాంప్ (సిఎటిసి)లో భాగంగా శుక్రవారం ఆయన ప్రారంభోపన్యాసం చేశారు. ఎన్‌సిసి 'సి' సర్టిఫికెట్ పూర్తి చేసిన కేడెట్లకు త్రివిధ దళాలలో నేరుగా ఆఫీసర్ స్థాయి ఉద్యోగాలలో స్థిరపడే అవకాశం ఉందని దీనికి అవసరమైన శిక్షణను కూడా అందించడం జరుగుతుందని అన్నారు. క్యాంపులో నేర్చుకున్న అంశాలని తమ రోజువారి జీవితంలో అలవాటుగా చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ కమాండెంట్ లెఫ్టినెంట్ నీలయ్య, ఎన్‌సిసి అధికారులు మహేష్, శివరాం, గంగాధర్ పరేడ్ శిక్షకులు సుబేదార్ మేజర్ అనిల్, సి.ఎల్.ఎన్. రెడ్డి పాల్గొన్నారు.

ద్రవ జీవామృతం తయారు విధానాన్ని పరిశీలిస్తున్న ఎఒ

ప్రకృతి వ్యవసాయంతో అధిక దిగుబడులు

ప్రజాశక్తి - ముద్దనూరు

ప్రకృతి వ్యవసాయం వల్ల తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు పొందవచ్చని మండల వ్యవసాయ అధికారి వెంకటకృష్ణారెడ్డి తెలిపారు. మండలంలోని బడుగువారిపల్లె గ్రామంలో శుక్రవారం ప్రకృతి వ్యవసాయం ద్వారా సాగు చేసిన ప్రత్తి పంటను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎఒ మాట్లాడుతూ ప్రకృతిలో సహజంగా లభించే సహజ సిద్ధమైన ఎరువులతో పంటలు సాగు చేసినట్లు తెలిపారు. పత్తిలో మిశ్రమ పంటలుగా కంది, అలసంద, ఆముదం, మటిక, గోరు చిక్కుడు, మొక్కజొన్న వంటి పంటలు ప్రకృతి వ్యవసాయంతో సాగు చేసినట్లు చెప్పారు. క్రిమి సంహారక మందులు వాడకుండా ద్రవ జీవామృతం తయారు చేసి పొలానికి పిచికారీ చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఆర్.రామసుధ, రమణయ్య, ముని భూపాలుడు, రైతులు పాల్గొన్నారు.

15లోపు ఇకెవైసి చేసుకోవాలి

ప్రజాశక్తి - చాపాడు

ఖరీఫ్ సీజన్‌లో పంటలు సాగు చేసే రైతులు సమీప రైతు సేవా కేంద్రాల్లో పంట నమోదు చేసుకొని ఈనెల 15లోగా ఇకెవైసి కూడా పూర్తి చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి మ్యాగీ తెలిపారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం రైతులు వరి పంటను సాగు చేపడుతున్నారన్నారు. ఇప్పటివరకు 4వేల ఎకరాలలో వరి పంట సాగు చేసినట్లు రైతులు పంట నమోదు చేసుకున్నారన్నారు. మండల పరిధిలో 15వేల ఎకరాలలో వరి పంట సాగయ్యే అవకాశం కనిపిస్తుందన్నారు. ప్రభుత్వ పథకాలు, ఎరువులు అందాలంటే ఈ కెవైసి తప్పనిసరి అన్నారు. కావున రైతులు పంట సాగు చేయగానే వ్యవసాయ సిబ్బంది వద్ద నమోదు చేసుకోవాలన్నారు. రైతు సేవకేంద్రాల్లో అన్ని రకాల ఎరువులు అందుబాటులో ఉన్నాయని, అవసరమైన వారు పొందాలని ఎఒ సూచించారు.

ఆయా ఉద్యోగానికి దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి - ఖాజీపేట

మండలం పరిధిలోని రంగాపురం-1 అంగన్వాడీ కేంద్రం ఆయా ఉద్యోగానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు స్త్రీ శిశు సంక్షేమ శాఖ మైదుకూరు క్లస్టర్ సిడిపిఒ శ్రీదేవి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా ఉద్యోగం ఓసి వర్గానికి చెందినవారై ఉండాలన్నారు. దరఖాస్తులను మైదుకూరు ఐసిడిఎస్ కార్యాలయంలో ఈ నెల 17లోపు సమర్పించాల్సి ఉందన్నారు. ఈ అవకాశాన్ని అర్హులు సద్వినియోగం చేసుకోవాలని శ్రీదేవి కోరారు.

అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న సిబ్బంది

ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ

ప్రజాశక్తి - చాపాడు

మండల పరిధిలోని పల్లవోలు గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నివారణ సంస్థ ఆధ్వర్యంలో చైల్డ్ ఫండ్ ఇండియా లింకు వర్కర్స్ స్కీం వారు శుక్రవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిహెచ్ఒ సోనీ మాట్లాడుతూ హెచ్ఐవి, ఎయిడ్స్, టీబీ రాకుండా ప్రభుత్వం అన్ని రకాల వైద్య సదుపాయాలు కల్పిస్తుందన్నారు. అవగాహన ద్వారా వీటిని నివారించే అవకాశం ఉంటుందన్నారు. ఐసిటిసి కేంద్రాల్లో హెచ్ఐవి పరీక్షలు చేయించుకునే అవకాశం ఉందన్నారు. సూపర్వైజర్ దర్బార్‌వలి మాట్లాడుతూ హెచ్ఐవి, ఎయిడ్స్ ద్వారా సంక్రమించే లైంగిక వ్యాధులు నివారణలో ఏబిసి ఆరోగ్య సూత్రాలు పాటించాలన్నారు. కండోమ్ ఉపయోగాలు వివరించారు. కార్యక్రమంలో సిఎల్‌డబ్ల్యూ సురేంద్ర, ఏఎన్ఎం హేమలత, ఇంజనీరింగ్ అసిస్టెంట్ కేశవ, సచివాలయ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జడ్జి షేక్ ఫియిజెనీషా

పేదలకు ఉచిత న్యాయ సహాయం

జూనియర్ సివిల్ జడ్జి షేక్ ఫియిజెనీషా

ప్రజాశక్తి - చక్రాయపేట

పేద ప్రజలకు ఉచిత న్యాయ సహాయం చేస్తామని లక్కిరెడ్డిపల్లె మండల లీగల్ సర్వీసెస్ అథారిటీ కమిటీ చైర్మన్ జూనియర్ సివిల్ జడ్జి షేక్ ఫియిజెనీషా పేర్కొన్నారు. శుక్రవారం కే రాజుపల్లె గ్రామంలో రాష్ట్ర లీగల్ సర్వీసెస్ ఆదేశాల మేరకు లీగల్ లీటర్ సి క్యాంపును నిర్వహించారు. ముఖ్య అతిథిగా షేక్ ఫియి జెనీసా, లక్కిరెడ్డిపల్లె బార్ అధ్యక్షులు ఎంఎల్ రామచంద్రారెడ్డి మాట్లాడుతూ ప్రతినిత్యం చట్టాలతో ప్రతి పౌరుడు జీవించాల్సి ఉంటుందన్నారు. పేద ప్రజలకు, విభిన్నప్రతిభావంతులు, మతిస్థిమితం లేని వారికి ఉచిత న్యాయ సహాయం చేస్తామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ వెంకటరెడ్డి, ఏఐఎస్ఐ శేషురావు, రిటైర్ న్యాయవాది చెన్నకృష్ణయ్య, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతో మెరుగైన ఆరోగ్యం

పౌష్టికాహారం గురించి వివరిస్తున్న శిశు సంక్షేమ శాఖ అధికారులు

ప్రజాశక్తి - ఖాజీపేట

గర్భిణీలు, బాలింతలకు పౌష్టికాహారం తీసుకోవడం వల్ల మెరగైన ఆరోగ్యం చేకూరుతుందని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ భారతి పేర్కొన్నారు. స్థానిక ఖాజీపేటలోని అంగన్వాడీ కేంద్రం-2లో శుక్రవారం పోషకాహార మాసోత్సవాల సందర్భంగా పౌష్టికాహారం, రక్తహీనత గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పాలు, పండ్లు, ఆకుకూరలు, చిరు ధాన్యాల గురించి వివరించారు. పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా జన్మించబోయే చిన్నారులు ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. కార్యక్రమంలో ఎఎన్ఎం సునీత, అంగన్వాడీ కార్యకర్త సత్యవతమ్మ, టీచర్ జ్యోతి పాల్గొన్నారు.

చాపాడు : గర్భిణులు, బాలింతలు క్రమం తప్పకుండా ఆకుకూరలు, కూరగాయలు, చిరుధాన్యాలు తీసుకోవాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ సుబ్బరత్నమ్మ తెలిపారు. భద్రిపల్లె, విశ్వనాథపురం గ్రామాల్లో పోషణ మాసోత్సవాలు సందర్భంగా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఎఎన్ఎం జాస్మిన్, సిహెచ్ఒ శ్రీనివాసులు, అంగన్వాడీ కార్యకర్తలు హేమాంబ, అరుణ, అంకాలమ్మ, ప్రవళిక, ఆశా వర్కర్ ఆదిలక్ష్మి, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

చక్రాయపేట : గర్భిణులు పౌష్టికాహారాన్ని తీసుకోవాలని ఐసిడిఎస్ సిడిపిఒ సునీత పేర్కొన్నారు. శుక్రవారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో మండలంలోని టి.గడ్డంవారిపల్లె, సిద్ధారెడ్డిగారి పల్లె అంగన్వాడీ కేంద్రంలో పౌష్టికాహార మాసో త్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో శిశు సంక్షేమ మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు పోషకాహార మాసోత్సవాలను ప్రతి గ్రామంలో నిర్వహిస్తున్నామన్నారు. సమతుల్య ఆహారం పట్ల ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ నాగ సుభాషిణి, మహిళా పోలీస్ మందాకిని, ఎఎన్ఎం శ్రీదేవి, అంగన్‌వాడీ వర్కర్లు వరలక్ష్మి, విజయమ్మ, తల్లులు, ప్రజలు పాల్గొన్నారు.

ర్యాలీ నిర్వహిస్తున్న ఐసిడిఎస్ సిబ్బంది

ఇసుక రీచ్ ఏర్పాటు చేస్తే ఆత్మహత్యలే శరణ్యం

ప్రజాశక్తి - చక్రాయపేట

గండికోవూరు గ్రామం వద్ద పాపాగ్ని నదిలో ఇసుక రీచ్ ఏర్పాటు చేస్తే ఆత్మహత్యలే శరణ్యం అని గండికోవూరు గ్రామ రైతులు వాపోయారు. పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణలో భాగంగా శుక్రవారం గ్రామంలో రైతులు సమావేశం ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా జిల్లా రెవెన్యూ అధికారి గంగాధరగౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులు తమ సమస్యలను వివరించారు. ఆ మేరకు రైతులు నివేదికలు అందించారు. అనంతరం గంగాధర్ గౌడ్ మాట్లాడుతూ రైతుల అభిప్రాయాలను ప్రభుత్వానికి నివేదిక పంపుతామన్నారు. కార్యక్రమంలో ఆర్‌డిఒ బికె వెంకటేశులు, డిడి ఇన్‌ఛార్జి మైన్స్ శ్రీనివాసులు, తహశీల్దార్ విజయకుమారి, ఎంపిడిఒ సోమశేఖర్, ఆర్వేవ్యాలీ సిఐ నాగరాజు, ఇతర అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

కేంద్రం రూ.5వేల కోట్లు విడుదల చేయాలి

ప్రజాశక్తి - వేంపల్లె

విజయవాడ విపత్తును జాతీయ విపత్తుగా ప్రకటించి కేంద్ర ప్రభుత్వం వెంటనే రూ.5 వేల కోట్లు విడుదల చేయాలని పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి సూచించారు. శుక్రవారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ విజయవాడ నగరం ఆంధ్రప్రదేశ్‌కు గుండెకాయ వంటిదన్నారు. బుడమేరు వరద, కృష్ణమ్మ వరద, కొండ చరియలు విరిగి పడడంతో ముప్పేట దాడి వల్ల కనీవినీ ఎరుగని నష్టం వాటిల్లిందని చెప్పారు. పునరావాస కార్యక్రమాలు ముమ్మరంగా సాగుతున్నాయని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ వచ్చి జలప్రళయం అని చెప్పారని తెలిపారు. ఈ నేపథ్యంలో మళ్లీ సాధారణ స్థితికి రావాలంటే భారీ స్థాయిలో నిధులు కావాలని పేర్కొన్నారు.

వ్యాపారులకు న్యాయం చేస్తాం

ఎస్‌సి కార్పొరేషన్ డిడి సరస్వతి

ప్రజాశక్తి - వేంపల్లె

రోడ్డు వెడల్పుల్లో ఎస్‌సి కార్పొరేషన్ గదులకు మరమ్మతులు చేసుకొన్న దుకాణాదారులకు న్యాయం చేస్తామని ఎస్‌సి కార్పొరేషన్ డిడి సరస్వతి పేర్కొన్నారు. ఇటీవల స్పందన కార్యక్రమంలో ఎస్‌సి కార్పొరేషన్ వాణిజ్య గదుల్లో వ్యాపారం చేసుకొంటున్న వారు తాము గదులకు ఖర్చు చేసుకొన్న డబ్బులను మంజూరు చేయాలని కలెక్టర్‌ను కోరారు. ఈనేపథ్యంలో కలెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం డిడి సరస్వతి, ఇఇ గురివిరెడ్డి ఆ గదులను పరిశీలించారు. వాస్తవ పరిస్థితులను కలెక్టర్ దృష్టికి తీసుకెళతామని అధికారులు తెలిపారు.

వేంపల్లెలో పిచ్చి కుక్క సైర్వ విహారం

ప్రజాశక్తి - వేంపల్లె

వేంపల్లెలో పిచ్చికుక్క సైర్వ విహారం చేస్తూ ఆరుగురిని గాయపరిచింది. శుక్రవారం వేంపల్లెలో హనుమాన్ జంక్షన్, రాయచోటి బైపాస్, ఎన్టీఆర్ సర్కిల్‌లో ఉన్న వారిపై పిచ్చికుక్క దాడి చేయడంతో జమాల్ వలి, థామస్ వెంకటసుబ్బయ్య, గోపాల్‌రెడ్డితోపాటు పలువురికి రక్త గాయాలయ్యాయి. పిచ్చి కుక్క కరవడంతో బాధితులు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి ప్రథమ చికిత్స చేయించుకున్నారు. ఆయా ప్రాంతాల్లో వెళ్లే ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. సైర్వ విహారం చేస్తున్న పిచ్చి కుక్కను పట్టి, తమను కాపాడాలని ప్రజలు కోరుతున్నారు. రాయచోటి బైపాస్, ఎన్టీఆర్ సర్కిల్, హనుమాన్ సర్కిల్‌లో పిచ్చికుక్క ఎక్కువగా తిరుగుతోందని హడలిపోతున్నారు. కుక్కలు వెంబడించడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరుగుతున్ననట్లు పలువురు వాపోతున్నారు. వేంపల్లెలో ఎక్కువగా ఉన్న కుక్కలు పట్టి వేరే అడవి ప్రాంతాల్లో వదలాలని ప్రజలు కోరుతున్నారు.

అధిక ధరలకు పండ్లు,పూలు విక్రయాలు

ప్రజాశక్తి-రైల్వేకోడూరు : వినాయక చవితి పండుగ సందర్భంగా పండ్లు పూలు కూరగాయలు విపరీతంగా పెరిగాయి. పండ్ల దుకాణంలో అన్ని రకాల పండ్లు రెండేసి వంతున ఒక కవర్లో వేసి మూడు నుంచి నాలుగు వందల రూపాయలకు విక్రయిస్తున్నారు. అలాగే పూలు ధరలు కూడా విపరీతంగా పెంచి 100 గ్రాముల జాజిపూలు 100 రూపాయలతో, రోజాపూలు కిలో మూడు నుంచి నాలుగు వందల రూపాయలు వరకు అమ్ముతున్నారు. కూరగాయల ధరలు కూడా విపరీతంగా పెంచి సామాన్యులకు అందుబాటులో లేకుండా పెంచారు.

నేటి నుంచి గణపతి ఉత్సవాలు

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు : ఈ నెల 7వతేదీ నుంచి గణపతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించనున్నట్లు శ్రీగణపతి మహోత్సవ కమిటీ నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ 48వ శ్రీగణపతి మహోత్సవం సందర్భంగా శివాలయంలో ఈ నెల 7న శనివారం నుంచి 11వ తేదీ బుధవారం వరకు శ్రీచతుర్ముఖ శ్వేత వర్ణ మహాగణపతిని మట్టితో ప్రతిష్టించి అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నామన్నారు. సమావేశంలో కార్యదర్శి అట్ల నరశింహారెడ్డి, కోశాధికారి తెల్లాకుల వీర సుబ్రహ్మణ్యం, ఉపాధ్యక్షులు నాగిరెడ్డి, గురివిరెడ్డి, సహాయ కార్యదర్శులు యల్లంపల్లి శంకరయ్య, దొంతు ఓబులేసు, నిర్వాహక కార్యదర్శులు గోనా ప్రభాకర్‌రెడ్డి, ముత్యాల సేతురావు, క్రియాశీలక సభ్యులు జొన్నవరం వీరారెడ్డి, కరమలకూటి సురేష్‌కుమార్ పాల్గొన్నారు.

పారిశుధ్యంపై దృష్టి సారించాలి

ప్రజాశక్తి - మైదుకూరు

పారిశుధ్యంపై దృష్టి సారించాలని ఎంపిడిఒ లక్ష్మీదేవి సూచించారు. పారిశుధ్యం నిర్వహణపై నిర్లక్ష్యం ఉండకూడదని ఆమె తెలిపారు. మండల పరిధిలోని వనిపెంట గ్రామ పంచాయతీని శుక్రవారం ఆమె పరిశీలించారు. పరిశుభ్రతగా ఉంచేందుకు ప్రజలతో కలిసి భాగస్వాములు అయ్యేలా చూడాల న్నారు. గ్రామాల్లో ప్రజలకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. వర్షాకాలంలో ప్రధాన కూడళ్ల వద్ద, ఇంటి పరిసరాలు, మురుగు నీరు నిల్వ ఉండకుండా చర్యలు చేపట్టాలన్నారు. గ్రామాల్లో మురుగునీటి కాల్వలను ఎప్పటికప్పుడు శుభ్రపరుస్తూ వర్షపు నీరు నిలువ లేకుండా తొలగించేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, విస్తరణ అధికారి సుధాకర్, గ్రామ కార్యదర్శి, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు స్పాట్ అడ్మిషన్లు కల్పించాలి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

యూనివర్సిటీ క్యాంపస్‌లలో లేట్రల్ ఎంట్రీ డిప్లమా విద్యార్థులకు స్పాట్ అడ్మిషన్ రూపంలో ఇంజనీరింగ్ కళాశాలలో చేరే అవకాశం కల్పించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి వేదిక కన్వీనర్ గంజికుంట నాగరాజు ఆధ్వర్యంలో వైవియు వైస్ ఛాన్స్‌లర్‌కు, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ జయరాం రెడ్డికి వినతిపత్రం అందజేవారు. ఈ సందర్భంగా గంజికుంట నాగరాజు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రయివేట్ కళాశాల మాదిరిగానే గవర్నమెంట్ ఇంజనీరింగ్ కళాశాలలో కూడా ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేసేలా స్పాట్ అడ్మిషన్లు నిర్వహించి.. ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థులకు గవర్నమెంట్ ఫీజుల ద్వారానే సీట్లు కేటాయించి వారి ఉన్నత విద్యాభివృద్ధికి సహకరిం చాలన్నారు. స్పందించిన విసి, ప్రిన్సిపల్ తక్షణమే సంబంధిత అధికారులతో చర్చించి క్యాంపస్‌లో ఖాళీగా ఉన్న సీట్లను ఫుల్‌ఫిల్ చేసేలా కమిటీ వేసి లేట్రల్ ఎంట్రీ డిప్లమా విద్యార్థులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు సుబ్బరాయుడు, హరిబాబు నాయుడు పాల్గొన్నారు.

నాయకుల అండతో ప్రభుత్వ స్థలంలో బోరు

చక్రాయపేట : సురభి గ్రామం నాగలగట్టుపల్లిలో ఖాతా నెంబర్ 181 సర్వేనెంబర్ 114 వ్యవసాయ భూమికి పక్కన ప్రభుత్వ స్థలంలో శ్రీరాములు బోరు వేశారని, అదే గ్రామానికి చెందిన కొవ్వూరు రామలింగేశ్వర రెడ్డి కుమారుడు ప్రదీప్‌రెడ్డి శుక్రవారం రెవెన్యూ అధికారులకు, పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో రెవెన్యూ అధికారులు సర్వే చేసి అది ప్రభుత్వ స్థలాన్ని గుర్తించి బోర్డు నాటినప్పటికీ తిరస్కరించి బోర్ వేశాడని, అధికార నాయకులు అండదండతో మోటర్ కూడా బిగించడానికి ప్రయత్నం చేస్తున్నాడని ఫిర్యాదు చేసినట్లు రామలింగేశ్వర రెడ్డి తెలిపారు.

ఇసుక అక్రమ రవాణాపై దాడులు

వేంపల్లె : పాపాఘ్ని నదిలో ఇసుక అక్రమ రవాణా చేస్తున్న వారిపై పోలీసులు దాడులు చేశారు. టిప్పర్, జెసిబిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వేంపల్లెలోని పాపాఘ్ని నదిలో శుక్రవారం తెల్లవారుజామున ఇసుకను అక్రమంగా తరలించేందు ప్రయత్న సమాచారాన్ని సిఐ సురేష్‌రెడ్డికి అందజేశారు. ఆయన ఆదేశాల మేరకు ఎస్ఐ తిరుపాల్ నాయక్ దాడులు నిర్వహించారు. టిప్పర్, జెసిబిని వేంపల్లె పోలీసుస్టేషన్‌కు తరలించారు. కేసులు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తే అలాంటి వాహనాలపై కేసులు నమోదు చేస్తామని ఎస్ఐ హెచ్చరించారు.

పత్తి పంటలో క్షేత్ర పరిశీలన

ఎర్రగుంట్ల : మండలంలోని పెద్దనపాడు గ్రామంలో వ్యవసాయ శాఖ, కడప కెవికె సంయుక్తంగా పత్తి పంటలో క్షేత్ర పరిశీలన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా వ్యవసాయశాఖ-జిల్లా వనరుల కేంద్రం అధికారి శైలజ మాట్లాడుతూ పత్తి పంటలో రసం పీల్చు పురుగుల నియంత్రణకు పలు సూచనలు చేశారు. కమలాపురం వ్యవసాయశాఖ సహాయ సంచాలకులు ఎవి నరసింహారెడ్డి మాట్లాడుతూ శనగ పంట సాగు చేసే రైతులు ఒక కిలో విత్తనానికి అయిదు మిల్లిగ్రాముల టేబుకొనోజోల్ కలిపి విత్తన శుద్ధి చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎఒ శ్రీకాంత్‌రెడ్డి, గ్రామ వ్యవసాయ సహాయకులు సతీష్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

జలహారతి ఇస్తున్న ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్

ఎర్రచెరువుకు జలకళ

ప్రజాశక్తి - మైదుకూరు

పట్టణంలోని ఎర్రచెరువుకు జలకళ రావడం హర్షణీయమని ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ పేర్కొన్నారు. దాదాపు ఆరేళ్ల తర్వాత ఎర్రచెరువు నిండడంతో శుక్రవారం ఎమ్మెల్యే అక్కడికెళ్లి జలహారతి ఇచ్చారు. ఎర్రచెరువుకు నీరు రావడానికి కృషి చేసిన ఎమ్మెల్యేకు మైదుకూరు మున్సిపాలిటీ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీకి రూ.55 వేలు చెక్కును అందజేస్తున్న రిటైర్డ్ ఇఒ ప్రతాప్

వరద బాధితులకు విరాళాలు అందజేత

ప్రజాశక్తి - వేంపల్లె

వరద బాధితుల సహాయార్థం దేవస్థానం రిటైర్డ్ ఇఒ ప్రతాప్ రూ.55 వేలు విరాళం ఇచ్చారు. శుక్రవారం పులివెందులలో ఉన్న ఎమెల్సీ రాంగోపాల్‌రెడ్డిని ప్రతాప్ కలిసి చెక్కును అందజేశారు. తన వంతు బాధితులకు అదుకోనేందుకు ఈ సహాయం ముఖ్యమంత్రికి అందజేయాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి వరద బాధితుల కోసం దాతలు ముందుకు వచ్చి ప్రభుత్వానికి సహకరించడం సంతోషకరమని తెలిపారు. వరద బాధితులను ఆదుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కార్యక్రమంలో మాజీ దేవస్థానం చైర్మన్ జివి రమణ, టిడిపి నేతలు పోతిరెడ్డి శివ, డివి సుబ్బారెడ్డి పాల్గొన్నారు. వరద బాధితుల సహాయార్థం కోసం వేంపల్లెలోని టిడిపికి చెందిన యవ నాయకుడు సింగారెడ్డి రజనీకాంత్‌రెడ్డి రూ.20 వేలు స్థానిక టిడిపి నేతలకు అందజేశారు. సింగారెడ్డి జయరామిరెడ్డి రూ.10 వేలు, మండల కన్వీనర్ రామమునిరెడ్డి రూ.10 వేలు, మహమ్మద్ షబ్బీర్ రూ.10వేలు, బాలస్వామిరెడ్డి రూ.15 వేలు, పివి రమణ రూ.5 వేలు, రామిరెడ్డిపల్లి జగన్నాథరెడ్డి రూ.10 వేలు, పూల అల్లాబకష్ రూ.5 వేలుతోపాటు ప్రతి టిడిపి కార్యకర్త వెయ్యి నుంచి రెండు వేల వరకు విరాళం ఇచ్చారు. ప్రతి దుకాణాదారుడు మంచి హృదయంతో విరాళం ఇవ్వడంతో టిడిపి నేతలు హర్షం వ్యక్తం చేశారు. ప్రజలు, టిడిపి కార్యకర్తలు ఇచ్చిన విరాళాలలను ముఖ్యమంత్రి వరద బాధితుల సహాయ నిధికి పంపిస్తామని టిడిపి నేతలు చెప్పారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి

పోలీసు సేవలకు రూ.2 లక్షలు వితరణ

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

విజయవాడలో వరద భాదితులకు పోలీస్ వారు చేస్తున్న సేవలను గుర్తించి జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి, టిడిపి ఇన్‌ఛార్జి భూపేష్ సుబ్బరామిరెడ్డి కలిసి రూ.2లక్షల వితరణ చేశారు. విజయవాడలో బాధితులకు సాయం చేస్తూ పోలీసుల సేవలను గుర్తించారు. అనంతరం వారు మాట్లాడుతూ పోలీసుల సేవ వెలకట్టలేనిదని, నిరంతరం బాధితుల శ్రేయస్సు కోసం పనిచేస్తున్నారని తెలిపారు. వారికి మరింత ఉత్సాహం ఇచ్చేందుకు ఈ ఆర్థికసాయం చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో దేవగుడి యూత్ సింగంరెడ్డి నాగేశ్వరరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

వరద బాధితులకు విద్యార్థుల వంతుగా..

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

కృష్ణా, గుంటూరు జిల్లాల్లో సంభవించిన వరదల వల్ల నష్టపోయిన ప్రజల సహాయార్థం జమ్మలమడుగులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఈడిగపేట హైస్కూల్ ఆంగ్ల ఉపాధ్యాయులు చాంద్‌బాషా ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులు రూ.8000 సేకరించి సీఎం రిలీఫ్ ఫండ్‌కు పంపారని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అనురాధ తెలిపారు. అనంతరం విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు.

విరాళాలను అందజేస్తున్న ప్రధానోపాధ్యాయులు అనురాధ, విద్యార్థులు

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE:: PULIVENDULA
O.S. No. 194/2022
Veerapu Venkata Giridhar Babu, Son of Late V. Chinna Reddaiah, aged about 52 years, Hindu, Working as Govt. Teacher, Residing at Door No. 1/1/151, Muddanur Road, Pulivendula Town and Mandal, YSR Kadapa District. **...Plaintiff**
Vs
Thurpunati Sudharshanam, Son of T. Subba Rao, aged about 60 years, Hindu, Working as Govt. Teacher, M.P.P. (Urdu) School, Abbarathi Street, Badvel Town and Mandal (Now Retired), Residing at Door No. 5/1-769, Gandhi Nagar, Badvel Town and Mandal, YSR District. **...Defendant.**
Defendant కు నోటీసు
పై కేసులోని వాది, ప్రతివాది అయిన మీమీద పై కోర్టులో దావా మొత్తము రాబట్టుకొనుటకు దావా దాఖలు చేసియున్నారు. సదరు కేసులోని ప్రతివాది అయిన మీకు పై కోర్టు వారు మీ నోటీసుకుగానూ 26.09.2024వ తారీఖున 10:30 ని॥లకు మీరుస్వయముగా గానీ మీ తరుపునవకీలు గానీ పై కోర్టులో హాజరై ఎటువంటి ఆక్షేపణలువున్నయెడల తెలుపుకొనవలెను. లేనియెడల నీపరోక్షముగా తీర్మాణించబడును అని తెలియజేయడమైనది.
//By Court Order//
V.A.VARA PRASADU
Advocate for Plaintiff, KADAPA.

IN THE COURT OF III ADDITIONAL JUNIOR CIVIL JUDGE, KADAPA.
I.A.No.669/2023
O.S.No.869/2020
Chintaginjala Ramachandraiah.
...Petitioner/Defendant No.6
Vs
Vendikatla Subbamma @ Kovvuru Subbamma and others.
...Respondents/Plaintiff/Defendants 1 to 5
NOTICE TO RESPONDENTS NO.4 TO 6
R4) Vendikatla Babu, S/o V. Subbanna, aged 52 years, D.No.38/105, Buddayapalli, adjacent to Ramalayam, Kadapa.
R5) Thota Dasthagiri, S/o late. T. Khader Basha, aged 38 years, near Jyothi Chemicals, Kadapa.
R6) Thota Subbarayudu,S/o late.T.Khader Basha, aged 35 years, near Jyothi Chemicals, Kadapa.
The above stands posted to 3/10/2024 for your appearance. On that day you can either personally appear or through an advocate before the above court at 10:30 A.M. and if you fail to appear on that day before the above court at 10:30 A.M. the case will be decided in your absence.
//By Order of the Court//
A. RAJA SEKHAR
Advocate for petitioner/ Defendant No.6.

మహారాజరాజశ్రీ మూడవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి, కడప
ఐ.ఎ. నెం.875/2024 ఇన్ ఓ.యస్.నెం.602/2024
నందలూరు గుల్జార్ బాను భర్త లేట్ యన్. హరూన్ సాహెబ్, ఇండియన్, ఇస్లాం, వయస్సు 65 సంవత్సరములు, ఫ్యామిలీ పెన్షనర్, రెసిడెంట్ ఆఫ్ హౌస్ డోర్ నెం.20/370, మస్తాన్ వల్లి వీధి, కడప టౌన్, వై.యస్.ఆర్.జిల్లా.
...పిటీషనర్/వాది
Vs
నందలూరు అమీర్ అహ్మద్ తండ్రి లేట్ యన్. హరూన్ సాహెబ్, ఇండియన్, ఇస్లాం, వయస్సు 45 సంవత్సరములు, ప్రొఫెసర్, రెసిడెంట్ ఆఫ్ హౌస్ డోర్ నెం.6/214, కె.యం. హెచ్ వీధి, ఆపోజిట్ తులసీ బీడీ ఫ్యాక్టర్, కడప టౌన్, వై.యస్.ఆర్. జిల్లా. **...రెస్పాండెంట్/ప్రతివాది**
రెస్పాండెంట్‌కు నోటీసు
పిటీషనర్ అయిన నందలూరు గుల్జార్ బాను గారు పై రాజశ్రీ వారి కోర్టులో మీపై రిజిష్టరు సెటిల్మెంట్ దస్తావేజు తేది.28.07.2017 రిజిష్టర్డు డాక్యుమెంట్ నెం.3872/2017 రద్దు నిమిత్తమై దాఖలు చేసిన దావా ఓ.యస్.నెం.602/2024 నందు గల పిటీషన్ ఐ.ఏ.నెం.875/2024 నందు మీ హాజరు నిమిత్తమై 04.10.2024వ తేదీన వాయిదా కలదు. కనుక మీరు స్వయంగా కాని వకీలు ద్వారా కాని పై రాజశ్రీ గారి కోర్టులో 04.10.2024 వ తేదీన ఉదయం గ॥ 10.30 ని॥కు హాజరై మీ అభ్యంతరములు తత్ సంబంధిత దస్తావేజులతో లిఖిత పూర్వకంగా తెలియజేయవలయును. లేనంతట పై కేసు మీ పరోక్షములో తీర్మాణించబడునని తెలియజేయడమైనది.
// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు//
టి.వి.యస్.యస్.మూర్తి
అడ్వకేట్ మరియు నోటరి, కడప -3.

మహారాజరాజశ్రీ మూడవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి, కడప
ఓ.యస్.నెం.602/2024
నందలూరు గుల్జార్ బాను భర్త లేట్ యన్. హరూన్ సాహెబ్, ఇండియన్, ఇస్లాం, వయస్సు 65 సంవత్సరములు, ఫ్యామిలీ పెన్షనర్, రెసిడెంట్ ఆఫ్ హౌస్ డోర్ నెం.20/370, మస్తాన్ వల్లి వీధి, కడప టౌన్, వై.యస్.ఆర్.జిల్లా.
...వాది
Vs
నందలూరు అమీర్ అహ్మద్ తండ్రి లేట్ యన్. హరూన్ సాహెబ్, ఇండియన్, ఇస్లాం, వయస్సు 45 సంవత్సరములు, ప్రొఫెసర్, రెసిడెంట్ ఆఫ్ హౌస్ డోర్ నెం.6/214, కె.యం. హెచ్ వీధి, ఆపోజిట్ తులసీ బీడీ ఫ్యాక్టర్, కడప టౌన్, వై.యస్.ఆర్. జిల్లా. **...ప్రతివాది**
ప్రతివాదికి సమన్లు
వాది అయిన నందలూరు గుల్జార్ బాను గారు పై రాజశ్రీ వారి కోర్టులో మీపై రిజిష్టరు సెటిల్మెంట్ దస్తావేజు తేది. 28.07.2017 రిజిష్టర్డు డాక్యుమెంట్ నెం.3872/2017 రద్దు నిమిత్తమై దాఖలు చేసిన దావా ఓ.యస్.నెం.602/2024 నందు మీ హాజరు నిమిత్తమై 04.10.2024వ తేదీన వాయిదా కలదు. కనుక మీరు స్వయంగా కాని వకీలు ద్వారా కాని పై రాజశ్రీ గారి కోర్టులో 04.10.2024 వ తేదీన ఉదయం గ॥ 10.30 ని॥కు హాజరై మీ అభ్యంతరములు తత్ సంబంధిత దస్తావేజులతో లిఖిత పూర్వకంగా తెలియజేయవలయును. లేనంతట పై కేసు మీ పరోక్షములో తీర్మాణించబడునని తెలియజేయడమైనది.
// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు//
టి.వి.యస్.యస్.మూర్తి
అడ్వకేట్ మరియు నోటరి, కడప -3.

మహారాజరాజశ్రీ మూడవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి, కడప
ఐ.ఎ. నెం.874/2024 ఇన్ ఓ.యస్.నెం.602/2024
నందలూరు గుల్జార్ బాను భర్త లేట్ యన్. హరూన్ సాహెబ్, ఇండియన్, ఇస్లాం, వయస్సు 65 సంవత్సరములు, ఫ్యామిలీ పెన్షనర్, రెసిడెంట్ ఆఫ్ హౌస్ డోర్ నెం.20/370, మస్తాన్ వల్లి వీధి, కడప టౌన్, వై.యస్.ఆర్.జిల్లా.
...పిటీషనర్/వాది
Vs
నందలూరు అమీర్ అహ్మద్ తండ్రి లేట్ యన్. హరూన్ సాహెబ్, ఇండియన్, ఇస్లాం, వయస్సు 45 సంవత్సరములు, ప్రొఫెసర్, రెసిడెంట్ ఆఫ్ హౌస్ డోర్ నెం.6/214, కె.యం. హెచ్ వీధి, ఆపోజిట్ తులసీ బీడీ ఫ్యాక్టర్, కడప టౌన్, వై.యస్.ఆర్. జిల్లా. **...రెస్పాండెంట్/ప్రతివాది**
రెస్పాండెంట్‌కు నోటీసు
పిటీషనర్ అయిన నందలూరు గుల్జార్ బాను గారు పై రాజశ్రీ వారి కోర్టులో మీపై రిజిష్టరు సెటిల్మెంట్ దస్తావేజు తేది.28.07.2017 రిజిష్టర్డు డాక్యుమెంట్ నెం.3872/2017 రద్దు నిమిత్తమై దాఖలు చేసిన దావా ఓ.యస్.నెం.602/2024 నందు గల పిటీషన్ ఐ.ఏ.నెం. 874/2024 నందు మీ హాజరు నిమిత్తమై 04.10.2024వ తేదీన వాయిదా కలదు. కనుక మీరు స్వయంగా కాని వకీలు ద్వారా కాని పై రాజశ్రీ గారి కోర్టులో 04.10.2024 వ తేదీన ఉదయం గ॥ 10.30 ని॥కు హాజరై మీ అభ్యంతరములు తత్ సంబంధిత దస్తావేజులతో లిఖిత పూర్వకంగా తెలియజేయవలయును. లేనంతట పై కేసు మీ పరోక్షములో తీర్మాణించబడునని తెలియజేయడమైనది.
// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు//
టి.వి.యస్.యస్.మూర్తి
అడ్వకేట్ మరియు నోటరి, కడప -3.

IN THE COURT OF THE HON'BLE 4th ADDITIONAL JUNIOR CIVIL JUDGE (MOBILE): KADAPA
O.S.No : 695 OF 2023
SHAIK KHASIM SAB, AADHAAR NO: 5007 2006 4754, Son of Shaik Raja Saheb, Muslim, aged about 62 years, Residing at Door No: 10/276, Bellam Mundy Street, Kadapa City.
...Plaintiff
Vs
1) SYED KHASIM BEE, AADHAAR NO: 3261 2622 3086, Ex-Wife of Shaik Khasim Sab, Muslim, aged about 60 years,
2) SYED MOHAMMED, AADHAAR NO: 3520 4316 9862 Son of Shaik Khasim Sab, Muslim, aged 40 years,
The DEFENDANTS NO: 1 & 2 being mother and son, residing at Door No: 8-1-300, Saipeta Street, Kadapa City. **...Respondents/Defendants 1 & 2**
SUMMONS TO DEFENDANTS NO: 1 & 2 UNDER ORDER 5 RULE 1 & 5 C.P.C
Where as the Plaintiff herein filed the suit against you being Defendants No: 1 & 2 8 for declaring that the Defendant No: 1 is no more my wife sine the last 25 years, and Restraining the defendants their men, followers, and associates, from disturbing and interfering with his peaceful life by means of Permanent Injunction and the suit stand posted on 11-09-2024 for your appearance therefore you being the Defendants No: 1 & 2 here by instructed to appear before the Hon'ble court on 11-09-2024 at 10-30 A.M sharp personally or through an Advocate, failing which the matter will be decide as Ex-parte.
//By Order of the Hon'ble Court//
S.MD.KHALEEL GHOUSE & P.ABBAS KHAN
Advocate for Plaintiff